ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమీక్ష

చౌటుప్పల్, జనవరి 21 : హైదరాబాద్‌లో ఇరిగేషన్ అధికారులతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజవర్గంలోని మూసి పరివాహక ప్రాంతంలో గల ధర్మారెడ్డి, బునాదిగాని, పిలాయిపల్లి కాల్వల సమస్యలు, పరిష్కార మార్గాల గురించి చర్చించారు. అదేవిధంగా చర్లగూడెం, లక్ష్మణపురం ప్రాజెక్టుల పనులపై ఆరా తీశారు. ఈ రెండు ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితుల పరిహారం గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ప్రాజెక్టుల నిర్మాణంపై అధికారులకు పలు సూచలు చేశారు. సమీక్షలో నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.



రాజిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

రాజిరెడ్డి సేవలు చిరస్మరణీయం

● జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 21 : హన్మాపురం సర్పంచ్ ఎడ్ల రాజిరెడ్డి సేవలు చిరస్మరణీయమని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని హన్మాపురంలో రాజిరెడ్డి దశదిన కర్మలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, ర్యాకల శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

దశదినకర్మలో ఘర్షణ...

ఎడ్ల రాజిరెడ్డి దశదినకర్మలో ఇరువురి మధ్య ఘర్షణ తలెత్తింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హన్మాపురం గ్రామానికి చెందిన తోటకూరి వెంకటేశ్‌కు అదే గ్రామానికి చెందిన రాగాల శ్రీనివాస్‌ల మధ్య తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన మోటె చందుకు గాయమైంది. క్షతగాత్రుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వస్తుండగా.. కాంగ్రెస్ పార్టీకి చెందిన తుమ్మేటి వెంకటేశ్, రాపర్తి కృష్ణ అడ్డుపడి ముందు కాంగ్రెస్ కార్యకర్త సింగారం నర్సింహ దశదినకర్మకు వెళ్లాలని పట్టుబట్టారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో వర్గం నాయకులు గోమారి ఎల్లారెడ్డి, రంగ మల్లేశ్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యే కుంభం సమక్షంలోనే ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు.

సమావేశంలో మాట్లాడుతున్న పూర్వ విద్యార్థి జిట్టా బాలకృష్ణారెడ్డి

ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి చేయూతనిద్దాం

● పూర్వ విద్యార్థుల పిలుపు

భువనగిరి సిటీ, జనవరి 21 : జిల్లా కేంద్రంలోని సీఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పునర్‌వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని కళాశాల పూర్వ విద్యార్థులు పిలుపునిచ్చారు. ఆదివారం జూనియర్ కళాశాల ప్రాంగణంలో కొలుపుల వివేకానంద అధ్యక్షతన పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి, తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నర్సింహ మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య, సంక్షేమ రంగాల్లో పనిచేస్తూ ఉన్నతమైన పదవుల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాంటి విద్యార్థులను తయారు చేసి కళాశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు అధునాతనమైన విద్యా విధానం తీసుకురావాలని కోరారు. ప్రభుత్వంతో పాటు పూర్వ విద్యార్థులు ఇందుకు ముందుకురావాలని కోరారు. ఫిబ్రవరి 4న కళాశాల ప్రాంగణంలో మరోసారి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోమారి సుధాకర్‌రెడ్డి, అతికం లక్ష్మీనారాయణ, జైని రవీందర్, హమీద్, సోమయ్య, చింతల కిష్టయ్య, ఎండీ హైమద్, పిసరి లింగారెడ్డి, సాదు విజయకుమార్, జహంగీర్, జైని వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, బాలరాజు, కృపాకర్, రాజు, నాగరాజు, రవి, మనోరంజన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన ఉద్యమకారుల సంఘం ప్రతినిధులు

తెలంగాణ ఉద్యమకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి, జనవరి 21 : తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బైరు రామాంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షుడిగా కూసుకుంట్ల కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కూరపాటి బాబు, సహాయ కార్యదర్శిగా కొంక లక్ష్మీనారాయణ, కోశాధికారిగా జమ్మిడి ముత్యంరెడ్డి, గౌరవ సలహాదారులుగా గోరంటి సుదర్శన్‌రెడ్డి, పాక మల్లేశ్‌యాదవ్, బొంగు బాలమణి, కళ్లెం రాఘవరెడ్డి, గౌరవాధ్యక్షుడిగా మెరుగు శశికళ, కొట్టం కరుణాకర్‌రెడ్డి, మైసగోని వెంకటేశం, సభ్యులుగా జోగు శ్రీను, ఎలగందుల ఉప్పలయ్య, చింతల శ్రీశైలం, కుడుముల జనార్దన్‌రెడ్డి, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బూడిద మారయ్య, గోడల సుధాకర్, ఉడతల శ్రీశైలం, నోముల బస్వారెడ్డి, కొండమడుగు భీమయ్య, మల్లయ్య, పోచయ్య ఎన్నికయ్యారు.

శివాజీ విగ్రహం కోసం విరాళం అందజేస్తున్న దశరథగౌడ్

శివాజీ విగ్రహం ఏర్పాటుకు విరాళం

ఆత్మకూరు(ఎం), జనవరి 21 : మండల కేంద్రంలో శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్ ఆదివారం రూ.11వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో శివాజీ యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మజ్జిగ నరేశ్, గోవర్ధన్, రాజు పాల్గొన్నారు.

తెలంగాణ సాధనలో ఉద్యమకారుల కృషి మరువలేనిది

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, జనవరి 21 : తెలంగాణ సాధనలో ఉద్యమకారుల కృషి మరువలేనిదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయిగణేశ్ ఫంక్షన్‌హాల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిష్టఫర్, చీమ శ్రీనివాస్, ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్, జడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, సర్పంచ్ బోళ్ల లలితాశ్రీనివాస్, ఎంపీటీసీ కుందారపు యశోద, మారగోని శ్రీనివాస్‌గౌడ్, బొడిగె సుదర్శన్, చిలుగూరి సత్తిరెడ్డి, గందమల్ల మల్లమ్మ, కొండూరి నీలమ్మ, బత్తిని రవీందర్, కొండూరి సత్తయ్య పాల్గొన్నారు.

మాందాపురంలో వైద్య శిబిరం ప్రారంభం

వలిగొండ : మండలంలోని మాందాపురంలో చావా ఫౌండేషన్, ఆర్‌కే దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య, న్యాయసలహా శిబిరాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్, జడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, సర్పంచ్ సోలిపురం సాగర్‌రెడ్డి, రాములు, వైద్యులు పాల్గొన్నారు.

భువనగిరి సిటీ : భువనగిరి పట్టణంలోని ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్, సర్పంచ్ శ్రీసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, ఎంపీపీ నూతి రమేశ్, మోటె నర్సింహ, ఎంపీటీసీ కోసంగి స్వామి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అరుణ

ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ ఏమాయే?

● బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు అరుణ

ఆత్మకూరు(ఎం), జనవరి 21 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు సోలిపురం అరుణఉపేందర్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలకు మహలక్ష్మీ పథకం ద్వారా నెలకు రూ.2500 ఇవ్వడంతో పాటు 200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లులు చెల్లిస్తామని ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ బీసు ధనలక్ష్మి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షురాలు పద్మ, రాములమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ప్రతి మొక్కనూ సంరక్షించాలి

● సర్పంచ్ నర్సింహారెడ్డి

పల్లెర్లలో మొక్కలకు నీళ్లు పడుతున్న సర్పంచ్ నర్సింహారెడ్డి

ఆత్మకూరు(ఎం), జనవరి 21 : హరితహారంతో పాటు పల్లె ప్రగతిలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని మండలంలోని పల్లెర్ల సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలోని ప్రధాన వీధుల వెంట నాటిన మొక్కలకు ఆయన నీళ్లు పెట్టారు. మొక్కల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జడ్పీహెచ్ఎస్ 2005-2006 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు

బీబీనగర్, జనవరి 21 : మండలంలోని కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 - 2006 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరేశలింగం, శేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, ఇందిర, పూర్వ విద్యార్థులు కనకబోయిన కిశోర్, కడెం కృష్ణకుమార్, బాలకృష్ణ, కడెం కుమార్, నరేశ్, మున్నా, మహేశ్, విజయకుమార్ గౌడ్, అనిత, భార్గవి, నస్రీన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

సాయి విద్యామందిర్ హైస్కూల్‌లో..

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని సాయి విద్యామందిర్ హైస్కూల్‌లో 1999-2000 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీఎస్ఎన్ మూర్తి, నాగార్జున్‌రావు, మల్లారెడ్డి, లక్ష్మణ్, యాదగిరి, జంగయ్య, గౌస్ పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి



భూదాన్‌పోచంపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తాసీల్దార్ వీరాబాయి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 21 : అర్హులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తాసీల్దార్ వీరాభాయి అన్నారు. ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ నమోదుతో పాటు జాబితాలో సవరణలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఆమె వెంట సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు నర్సింహులు, రాములు, షమీర్, అనూష, రేణుక, అరుణ పాల్గొన్నారు.

ఎన్నికైన చైతన్య యువజన సమాఖ్య ప్రతినిధులు

చైతన్య యువజన సమాఖ్య మండల కమిటీ

భూదాన్‌పోచంపల్లి, జనవరి 21 : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో ఆదివారం చైతన్య యువజన సమాఖ్య మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండు రాజు, ఉపాధ్యక్షుడిగా మిరియాల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా వనం వెంకటేశం, సహాయ కార్యదర్శిగా చిలువేరు రాములు, కోశాధికారిగా గుర్రం నర్సింహ, సాంస్కృతిక కార్యదర్శిగా రవ్వ లక్ష్మయ్య, క్రీడల కార్యదర్శిగా గుర్రం నాగేశ్వర్, సభ్యులుగా గోదాసు సీతయ్య, వనం భాస్కర్, కప్పల జంగయ్య, లక్ష్మణ్, లక్ష్మణ్, జంగయ్య, ఉపేందర్, మహేశ్ ఎన్నికయ్యారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు

● సీఐ దేవేందర్

బెల్టు దుకాణాల నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ దేవేందర్

చౌటుప్పల్, జనవరి 21 : బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని సీఐ ఎస్.దేవేందర్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ గ్రామాల బెల్టు షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బైండోవర్ చేసిన వారు తిరిగి పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, జారిమానా విధిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో ఎస్ఐలు ధనుంజయ్య, కె.యాదగిరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

మోత్కూరు, జనవరి 21 : మోత్కూరులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన మెంట చందు కారును అతి వేగంగా డ్రైవింగ్ చేస్తూ సాయి బాబా ఆలయం వీధిలో ఇంటి ముందు కూర్చున్న వారి మీదకు పోనిచ్చాడు. ఈ ఘటనలో నకిరేకంటి గీత, బాలెంల యాదమ్మ, సుక్క రుషికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

భూదాన్ పోచంపల్లి హనుమాన్ వాడలో నాటిన విద్యుత్ స్తంభాలు

స్తంభాలు నాటారు.. తీగలు మరిచారు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 21 : పట్టణంలోని పలు వార్డుల్లో విద్యుత్ స్తంభాలు నాటారు.. కానీ తీగలు ఏర్పాటు చేయడం మరిచిపోయారు. పలు వీధుల్లో వీధి లైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి విద్యుత్ తీగలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

యాదగిరిగుట్టలోని కొత్త బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

బస్సుల్లోనే దేవుడు కన్పిస్తుండు!

సెలవు దినం రావడంతో యాదగిరిగుట్ట టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు. సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సులో ఇరుక్కొని రావడంతో బస్సుల్లోనే దేవుడు కనిపిస్తున్నాడని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– యాదాద్రిభువనగిరి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రామన్నపేట, జనవరి 21 : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తాసీల్దార్ లాల్‌బహదూర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు.

ఆర్థిక సాయం

రాజాపేట, జనవరి 21 : మండలంలోని పారుపల్లి జడ్పీ హైస్కూల్ అంటెండర్ భూపతి మీనమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న 2003-04 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం భూపతి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎండీ అక్బర్ పాషా, భూపతి రవీందర్, కరుణాకర్, బాలకిషన్, వంచ రాజురెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన పొట్ట బత్తిని సత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందగా.. గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త కూనూరు సాయికుమార్‌గౌడ్ ఆదివారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య, కూనూరు నరేశ్, జెల్ల శ్రీనివాస్, రచ్చ ఆనంద్ ఉన్నారు.

నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు స్వామి

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

బొమ్మలరామారం, జనవరి 21 : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రంగాపూరం స్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మార్పీస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మైలారం జంగయ్య, ఉపాధ్యక్షుడిగా బాణాల నాగేశ్, ప్రధాన కార్యదర్శిగా రంగపూర్ శ్రీకాంత్, అధికార ప్రతినిధిగా మైలారం రాజు, యూత్ అధ్యక్షుడిగా రమేశ్, కార్యవర్గ సభ్యులుగా గజ్జేలి భిక్షపతి, బాలరాజు, మొగులయ్య, రొంపి గణేశ్‌ను ఎన్నుకున్నారు.

దక్షిణ షిరిడీసాయి మందిరంలో ధ్యానంలో పాల్గొన్న భక్తులు

రాముడి అడుగుజాడల్లో పయనించాలి

● ధ్యానర్షి మురళి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 21 : తండ్రిమాటకు కట్టుబడి ఉండి ఆదర్శపాలన చేపట్టిన రాముడి అడుగుజాడలో పయనించాలని ధ్యానర్షి మెగా మురళి సూచించారు. అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని మండల పరిధిలోని గంగసానిపల్లి సమీపంలో గల దక్షిణ షిరిడీసాయి క్షేత్రంలో నిర్వహించిన భజన, ధ్యాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అయోధ్యలో బాలరాముని ప్రతిష్ఠను పురస్కరించుకుని ప్రతి ఇంటిలో దీపాలను వెలిగించుకుని రామనామస్మరణ చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంపల్లి నగేశ్‌గౌడ్, ధ్యాన సరస్వతి మెగా అనూరాధ, భక్తులు పాల్గొన్నారు.

దినసరి కూలీ వితరణ

రాజాపేట : మండలంలోని జాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మన్నె వెంకటమ్మ అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో నిర్వహించే అన్నదానానికి వితరణ అందజేశారు. రోజంతా కష్టపడి వచ్చిన కూలీ డబ్బులు వితరణ చేసిన వెంకటమ్మను గ్రామస్తులు అభినందించారు.

మార్కండేశ్వరస్వామి ఆలయంలో వేసిన టెంట్లు

ఆలయాలు ముస్తాబు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 21 : అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా భూదాన్‌పోచంపల్లిలోని ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. మార్కండేశ్వర స్వామి ఆలయంలో టెంట్లు వేశారు. ఎల్ ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు.

రామన్నపేట : మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆలయాలను శుభ్రపరిచారు. మండలకేంద్రంలోని చెన్న కేశవ స్వామి ఆలయంలో పూజల అనంతరం అన్నదాన కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మెన్ లవణం ఉపేందర్ తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరచారి, సింధం లింగయ్య, మామిడ్లపల్లి ధీరజ్, హరిబాబు, కిషన్, రాంబాబు, సాయి, భూపాల్ పాల్గొన్నారు.